# సిద్దిపేట సంగారెడ్డి మెదక్



ఆదివారం 7 జూన్ 2026 పేజీలు : 10

## జిల్లా ఆర్థిక వృద్ధి రేటులో మెదక్ జిల్లా దూసుకుపోతుంది




గడిచిన ఆర్థిక సంవత్సరం లో 5607.28 కోట్ల రుణాల పంపిణీ.

లక్ష్య సాధన లో 85.05 శాతం పూర్తి

రైతులకు, మహిళా సంఘాలకు పెద్దపీట

పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి.

## పక్షుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



ప్రకృతి పరిరక్షణ, పక్షుల సంరక్షణపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో బర్డ్ వాక్ కార్యక్రమం నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. శనివారం పోచారంలోని డిబిసిలో నిర్వహించబడే బర్డ్ వాక్‌లో డీఎఫ్ఓ జోజి ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బందితో చేపట్టిన ఈ కార్యక్రమంలో మెదక్ డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, తో కలిసి అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జెండాతో ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్, డీఎఫ్ఓ జో.జి పోచారంలోని డిబిసిలో నాలుగు కిలోమీటర్ల బర్డ్ వాక్ లో పాల్గొన్నారు.

## పెద్ద చెరువుపై పోరు..

### మూడు దశాబ్దాల వివాదం మళ్లీ భగ్గుమంది





ఫిషింగ్ రైట్స్ కోసం కన్నాన్ పల్లి-గడిపెద్దాపూర్ మత్స్యకారుల మధ్య ఉద్రిక్తత

స్కిల్ టెస్ట్‌లో అర్హత సాధించిన 33 మందికి ఇంకా దక్కని హక్కులు..

న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్న కన్నాన్ పల్లి మత్స్యకారులు

కోర్టు ఆదేశాలు, అధికారుల సూచనల మధ్య చిక్కుకున్న ఫిషింగ్ రైట్స్ వివాదం



# గ్రామసభలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై చర్చ

**వర్షాకాలం నేపథ్యంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చర్యలు గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకం మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో గ్రామసభప్రజల సూచనలు, అభిప్రాయాల సేకరణ**





రాయికోడ్ జూన్ 6 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని సింగీతం గ్రామపంచాయతీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ శ్రావణి నిరంజన్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి, పరిశుభ్రత, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రావణి నిరంజన్ మాట్లాడుతూ.. గ్రామంలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యంగా వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు కృషి చేయాలని కోరారు. గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి జగదీష్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ద్వారా గ్రామస్థుల అవసరాలను తెలుసుకొని అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచి వాటి ఫలాలు అందరికీ అందేలా చూడాలని సూచించారు. మాజీ జెడ్పీటీసీ మల్లికార్జున్ పటేల్, మాజీ ఎంపీటీసీ నిరంజన్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో షరీఫ్, ఎంపీఓ అంజలీదేవి, ఎంఈఓ నరసింహులు, స్థానిక ఎస్సై చైతన్య కిరణ్, గ్రామ కార్యదర్శి లక్ష్మణ్ చారి, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ప్రజల నుంచి సూచనలు, అభిప్రాయాలను సేకరించారు. గ్రామసభ విజయవంతంగా ముగిసింది.

# మన గల్లీ - మన బాధ్యత..





**27వ వార్డులో స్వచ్ఛత కోసం కౌన్సిలర్ పిలుపు**

**జహీరాబాద్, జూన్ 06(ప్రజా జ్యోతి న్యూస్)** మన గల్లీ - మన బాధ్యత అనే నినాదంతో 27వ వార్డులో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కౌన్సిలర్ నామ స్రవంతి రవి కిరణ్ శనివారం సుభాష్ గంజ్ ప్రాంతంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఇల్లు ఎలాగైతే పరిశుభ్రంగా ఉంటుందో, మన గల్లీలను కూడా అంతే పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. వార్డులో నివసిస్తున్న ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించేందుకు, ఆమె స్థానిక మహిళలతో కలిసి వార్డులోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలు తమ ఇళ్ల నుంచి వెలువడే చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా, మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరణ వాహనాల్లోనే వేయాలని ఆమె ప్రజలను కోరారు. వార్డులో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యకరమైన జీవనశైలి సాధ్యమవుతుందని, అందుకు స్థానికులందరూ సహకరించాలని కౌన్సిలర్ విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక మహిళలు పాల్గొన్నారు. కౌన్సిలర్ చేపట్టిన ఈ స్వచ్ఛత కార్యక్రమంలో తాము పూర్తిగా భాగస్వామ్యం అవుతామని, చెత్తను నిర్ణీత వాహనాల్లోనే వేస్తామని స్థానిక మహిళలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం స్థానికులలో పారిశుధ్యం పట్ల కొత్త చైతన్యాన్ని నింపుతోందని, భవిష్యత్తులో కూడా ఇటు వంటి కార్యక్రమాల ద్వారా వార్డును ఆదర్శ వంతంగా తీర్చిదిద్దుతామని కౌన్సిలర్ స్రవంతి పేర్కొన్నారు. కార్యక్రమంలో జవాన్ శ్రీధర్, రిసోర్స్ పర్సన్ లక్ష్మి, స్వయం సహాయక సంఘం సభ్యులు, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు..

## గ్రామాభివృద్ధికి మంత్రి దృష్టికి ప్రజా సమస్యలు



**అందోల్, జూన్ 6, (ప్రజాజ్యోతి):** నేరడ గుంట గ్రామ సమగ్ర అభివృద్ధి మరి యు ప్రజా సమస్యల పరి ష్కారానికి సంబం ధించి గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయి కిరణ్ రాష్ట్ర మంత్రి దా మోదర రాజనర్సిం హను మర్యాద పూర్వ కంగా కలిసి వినతిపత్రం అంద జేశారు. మంత్రిని కలిసిన సందర్భంగా స ర్పంచ్ సాయి కిరణ్ ప్రజా జ్యోతిలో మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యలు, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక వసతుల కల్పనతో పాటు పలు ప్రజా అవసరాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి, ప్రభుత్వ పరిపాలనా సహకారం అందించాలని కోరగా మంత్రి దామోదర రాజనర్సింహ గ్రామ ప్రజల అవసరాలను శ్రద్ధగా విన్నారని. గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని సర్పంచ్ సాయి కిరణ్ తెలిపారు. మంత్రి సానుకూల స్పందన పట్ల సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ హర్షం వ్యక్తం చేసారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం..

**హుగ్గెల్లి గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి**

**హుగ్గెల్లిలో ఘనంగా ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక గ్రామ సభ**



**జహీరాబాద్,జూన్6 (ప్రజాజ్యో తిన్యూస్)** జహీరాబాద్ మం డలం లోని హుగ్గెల్లి గ్రామం లో ప్రజా స మస్యల పరి ష్కారం స మగ్రాభి వృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ గ్రామ సభ ఘనంగా జరిగింది. సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్ రెడ్డి, డిఎస్పీ సైదా, ఎస్ఐ కాశీనాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వక్తలు పేర్కొన్నారు. గ్రామ సభలే ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఉత్తమ వేదికలని విద్య, వైద్యం పారిశుధ్యం వంటి రంగాల్లో ప్రజల భాగస్వామ్యం అవసరమని వారు స్పష్టం చేశారు. ముఖ్యంగా రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచు కుని, అంటువ్యాధుల నివారణకు ప్రతి కుటుంబం తడి - పొడి చెత్తను వేరుగా సేకరించాలని, గ్రామాల్లో సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను సమర్థ వంతంగా అమలు చేయాలని సూచించారు. రైతులకు పంట మార్పిడి విధానాలు, వ్యవసాయ శాఖ సూచించే శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, డిజిటల్ తరగతులు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. అలాగే, ఓటరు జాబితా సవరణలో అర్హులైన ప్రతి ఒక్కరూ పేరు నమోదు చేసుకోవాలని, మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ సేవలను ఆపద సమయంలో వినియో గించుకోవాలని డిఎస్పీ సైదా సూచించారు. ఈ కార్యక్రమం లో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతి నిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యం: కౌన్సిలర్ షారుక్ ఖాన్





**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 6:** నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం వార్డు కౌన్సిలర్ షారుక్ ఖాన్ ఆధ్వర్యంలో వార్డు సభ నిర్వహించారు. వార్డులో నెలకొన్న సమస్యలను ప్రజల నుంచి నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు ఈ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ షారుక్ ఖాన్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, రహదారులు తదితర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు సభలో ప్రస్తావించినట్లు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే వార్డు అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ, వార్డు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజలు సూచించిన సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి, సీఐ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ షారుక్ ఖాన్ ముఖ్య అతిథులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మి గోపాల్, కో-ఆప్షన్ సభ్యులు ముంతాజ్, అఫ్రీన్ మొహీత్, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యత:: రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి





సంగారెడ్డి ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీ నిర్వహణ

**ప్రజా జ్యోతి ప్రతినిధి సంగారెడ్డి, జూన్ 06:-** ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయత మరియు భద్రతను మరింత బలోపేతం చేయడంలో భాగంగా జిల్లా కేంద్రంలోని పాత డీఆర్డీఏ కార్యాలయ ఆవరణలో ఉన్న ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు) గోడౌన్‌ను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ టి.ఎల్. సంగీత పాల్గొన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు గోడౌన్ సీళ్లను తెరిపించి, ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ యంత్రాలు మరియు ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. యంత్రాల భద్రత, నిల్వ విధానం, రికార్డుల నిర్వహణ, భద్రతా ప్రమాణాల అమలు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఈవో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సామాగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈవీఎంలు మరియు ఇతర ఎన్నికల




పరికరాల నిర్వహణలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఈవీఎం గోడౌన్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, మాస మరియు త్రైమాసిక తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల సామాగ్రి భద్రతకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ జైరాం నాయక్, పోలీసు శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన మీసేవ నిర్వాహకులు



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 6:** నారాయణఖేడ్ ఇంచార్జ్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఉప తహసీల్దార్ రాజు పాటిల్‌ను మీసేవ నిర్వాహకులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాల వేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.రాజు పాటిల్ నూతన బాధ్యతల్లో విజయవంతంగా పనిచేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని మీసేవ నిర్వాహకులు ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో మీసేవ కేంద్రాల నిర్వాహ కులు పండరీ రెడ్డి, షరీఫ్, కృష్ణ, అరీఫ్ పాల్గొని తహసీల్దార్‌కు అభినం దనలు తెలిపారు.

## దశలవారీగా ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

– జిన్నారం మున్సిపాలిటీ చైర్మన్ జనార్ధన్



**జిన్నారం/ప్రజాజ్యోతి** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డు సభ శనివారం నల్తూర్ వార్డు కార్యాలయంలో చైర్మన్ జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించారు. కొడకంచి, నల్తూర్ ప్రాంతాలకు చెందిన 6, 7, 8, 9 వార్డుల ప్రజలు ఈ సభలో పాల్గొని తమ గ్రామ సమస్యలు, అధికారుల, చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.
సభలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పంటల వైవిధ్యీకరణ, ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యత, రైతు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని వివరించారు. జిన్నారం పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని పేర్కొంటూ, ప్రజల భద్రత కోసం అన్ని వార్డుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.
మండల రెవెన్యూ అధికారి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. వర్షాకాల దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, నిర్వహణతో పాటు ఇతర ప్రజా సమస్యలపై చర్చించారు. ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, నరేందర్ రెడ్డి స్థానిక కౌన్సిలర్ లు వడ్డే కృష్ణ, మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## ఓఆర్ఆర్ పై మంటల్లో దగ్ధమైన వైస్ చైర్మన్ కారు

**లీడ్:**



ఐడీఏ బొల్లారం సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై శనివారం గడ్డపోతారం మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్ కు చెందిన కారు అకస్మాత్తుగా మంటలకు ఆహుతైంది. డ్రైవర్ అప్రమత్తతతో వెంటనే వాహనాన్ని రోడ్డు పక్కకు నిలిపి బయటకు దిగడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చినా అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైంది.

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** ఐడీఏ బొల్లారం సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గడ్డపోతారం మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్‌కు చెందిన కారు ఓఆర్ఆర్‌పై ప్రయాణిస్తుండగా ఇంజిన్ భాగం నుంచి ఒక్కసారిగా పొగలు రావడం ప్రారంభమైంది. పరిస్థితిని గమనించిన డ్రైవర్ అప్రమత్తమై వెంటనే కారును రోడ్డు పక్కకు ఆపి బయటకు దిగాడు. కొద్ది క్షణాల్లోనే మంటలు వ్యాపించి వాహనాన్ని పూర్తిగా చుట్టుముట్టాయి.ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సుమారు అరగంటపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే అప్పటికే కారు పూర్తిగా కాలిపోయింది. ప్రమాద సమయంలో డ్రైవర్ సురక్షితంగా బయటపడటంతో ప్రాణనష్టం జరగలేదు. సాంకేతిక లోపం కారణంగా మంటలు చెలరేగాయా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో అధికారులు విచారణ చేపట్టారు. ఘటన అనంతరం ఓఆర్ఆర్‌పై కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చర్యలతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.డ్రైవర్ అప్రమత్తత, సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో భారీ ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు.

## పింఛన్ లబ్ధిదారులు ముఖచిత్ర గుర్తింపు పూర్తి చేసుకోవాలి: కౌన్సిలర్ విజయ్ బుజ్జి



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 6:** తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు బ్యాంకుల ద్వారా చేయూత పింఛన్లు పొందుతున్న ప్రతి లబ్ధిదారు ఈ నెల 15వ తేదీలోపు తప్పనిసరిగా ముఖచిత్ర గుర్తింపు (ఫేస్ ఆథెంటికేషన్) ప్రక్రియను పూర్తి చేసుకోవాలని నారాయణఖేడ్ మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ విజయ్ బుజ్జి అన్నారు. ఆయన ఒక ప్రకటనలో పేర్కొం టూ..పింఛన్ లబ్ధిదారులు తమకు సంబంధించిన వార్డు అధికారిని సంప్రదించి ముఖచిత్ర గుర్తింపు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు ఈ ప్రక్రియ పూర్తి చేయడం ద్వారా పింఛన్ పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుందని పేర్కొన్నారు. 7వ వార్డు అధికారి ప్రవీణ్ 97042 52095ను సంప్రదించి అవసరమైన వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. అర్హులైన పింఛన్ లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని గడువులోపు ముఖచిత్ర గుర్తింపు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు.

# పెద్ద చెరువుపై పోరు.. మూడు దశాబ్దాల వివాదం మళ్లీ భగ్గుమంది

- ఫిషింగ్ రైట్స్ కోసం కన్సాన్ పల్లి--గడిపెద్దాపూర్ మత్స్యకారుల మధ్య ఉద్రిక్తత
- స్కిల్ టెస్ట్‌లో అర్హత సాధించిన 33 మందికి ఇంకా దక్కని హక్కులు..
- న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్న కన్సాన్ పల్లి మత్స్యకారులు
- కోర్టు ఆదేశాలు, అధికారుల సూచనల మధ్య చిక్కుకున్న ఫిషింగ్ రైట్స్ వివాదం
- పోలీసు బందోబస్తుతో చేపల వేటకు యత్నం.. అడ్డుకున్న కన్సాన్ పల్లి మత్స్యకారులు
- మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న చెరువు హక్కుల పోరాటం
- చెరువు మాది అంటున్న ఒక గ్రామం.. హక్కులు మావే అంటున్న మరో గ్రామం
- ఇరు గ్రామాల మధ్య ఉద్రిక్తత.. రంగంలోకి దిగిన పోలీసులు
- చర్చలతో పరిష్కారం చూపాలని ఇరు వర్గాలకు పోలీసుల సూచన
- దశాబ్దాల వివాదానికి పరిష్కారం ఎప్పుడు
- ఎదురుచూస్తున్న మత్స్యకార కుటుంబాలు..









**అందోలు, జూన్ 6, (ప్రజాజ్యోతి):** అందోల్ మండలంలోని కన్సాన్పల్లి, అల్లాదుర్గ్ మండలంలోని గడిపెద్దాపూర్ గ్రామాల మత్స్యకారుల మధ్య గత మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న పెద్ద చెరువు ఫిషింగ్ రైట్స్ వివాదం మరోసారి ఉద్రిక్తతకు దారితీసింది. చెరువు శిఖం మెజారిటీ భాగం కన్సాన్ పల్లి గ్రామ పరిధిలో ఉండటంతో తమకే చేపల వేట హక్కులు ఉండాలని కన్సాన్ పల్లి మత్స్యకారులు వాదిస్తుండగా, గడిపెద్దాపూర్ మత్స్య సహకార సంఘం మాత్రం చెరువుపై తమ హక్కులను కొనసాగిస్తోంది. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ వివాదంపై అధికారులు ఇటీవల స్కిల్ టెస్ట్ నిర్వహించి అర్హత సాధించిన కన్సాన్పల్లి గ్రామానికి చెందిన 33 మంది మత్స్యకారులను గడిపెద్దాపూర్ మత్స్య సహకార సంఘంలో చేర్చుకోవాలని సూచించారు. అప్పటి వరకు పెద్ద చెరువులో చేపల వేట హక్కులను ఎవరికీ ఇవ్వబోమని కూడా స్పష్టం చేసినట్లు కన్సాన్ పల్లి మత్స్యకారులు చెబుతున్నారు. అయితే అధికారుల సూచనలను అమలు చేయకుండా గడిపెద్దాపూర్ మత్స్య సహకార సంఘం వ్యవహరించిందని కన్సాన్ పల్లి మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. తమ సహకార సంఘం పరిధిలోని చెరువులు, కుంటల్లో నీరు తగ్గిపోవడంతో చేపలు చనిపోతున్నాయని పేర్కొంటూ కోర్టును ఆశ్రయించిన గడిపెద్దాపూర్ మత్స్యకారులు పెద్ద చెరువులో చేపల వేటకు అనుమతి కోరారు. దీనిపై న్యాయస్థానం సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శనివారం గడిపెద్దాపూర్ మత్స్య సహకార సంఘ సభ్యులు పోలీసు బందోబస్తుతో పెద్ద చెరువు వద్దకు చేరుకుని చేపల వేటకు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న కన్సాన్ పల్లి మత్స్యకారులు స్కిల్ టెస్ట్‌లో అర్హత సాధించిన 33 మంది సభ్యుల ధ్రువపత్రాలు, చెరువు శిఖం సంబంధిత పత్రాలను స్థానిక పోలీసులు, ఫిషరీస్ శాఖ అధికారులకు సమర్పించి తమకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టి న్యాయం చేయాలని కోరారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో అల్లాదుర్గం సీఐ రేణుక, జోగిపేట సీఐ అనిల్ కుమార్ తమ పోలీసు బృందాలతో సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే అవకాశం ఉందని ఇరు వర్గాలకు సూచించి, సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. “మూడు దశాబ్దాలుగా నష్టపోతున్నాం.. మాకు న్యాయం జరగాలి” అని కన్సాన్ పల్లి మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తుండగా, “చెరువుపై హక్కు మాదే.. దాన్ని వదులుకునే ప్రసక్తే లేదు” అని గడిపెద్దాపూర్ మత్స్యకారులు స్పష్టం చేస్తున్నారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ వివాదానికి అధికారులు, ప్రజాప్రతినిధులు ఎలాంటి పరిష్కారం చూపుతారో, మూడు దశాబ్దాలుగా న్యాయం కోసం పోరాటం చేస్తున్న కన్సాన్ పల్లి మత్స్యకారులకు ఏ మేరకు న్యాయం జరుగుతుందో వేచి చూడాల్సి ఉంది.

# మహిళల భద్రత, భరోసా సెంటర్, షీ-టీమ్స్ పనితీరు, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గొల్లపల్లి గ్రామ సభలో పాల్గొన్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల్లో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, జిల్లాలో మహిళల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, పోక్సో, అత్యాచార కేసుల్లో భరోసా కేంద్రం పనితీరు, మహిళల రక్షణ కోసం షీ-టీమ్స్ అందిస్తున్న సేవలు, సైబర్ నేరాల నివారణ చర్యలు, అత్యవసర సేవల వినియోగం తదితర అంశాలపై ప్రజలకు వివరించారు. సబ్‌డివిజన్‌ల వారీగా ఏర్పాటు చేసిన షీ-టీమ్ బృందాలు పాఠశాలలు, కళాశాలలు, బస్ స్టాండ్లు మరియు ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తూ ఆకతాయిలకు చెక్ పెడుతున్నాయి. అదే విధంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, పోక్సో చట్టం, అత్యాచార నిరోధక చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన పోక్సో, అత్యాచార కేసుల్లో బాధిత మహిళలకు అవసరమైన అన్ని రకాల మెడికో-లీగల్ సేవలను ఒకే గొడుగు కింద అందిస్తూ, బాధిత మహిళల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు భరోసా కేంద్రం ద్వారా సహాయ సహకారాలు అందించడం జరుగుతోంది అన్నారు. మహిళలు పని ప్రదేశాల్లో గానీ, ఇతర ప్రాంతాల్లో గానీ ఎలాంటి సమస్యలను ఎదుర్కొన్నా వెంటనే జిల్లా షీ-టీమ్ నంబర్ 8712656772 లేదా ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్-181/ డయల్-100కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, జిల్లా ప్రజల రక్షణలో జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని అన్నారు. సైబర్ నేరాల గురించి వివరిస్తూ, తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు వస్తాయని సైబర్ నేరగాళ్లు వేసే వలలో అమాయక ప్రజలు మోసపోతున్నారని తెలిపారు. మొదట కొంత డబ్బు వచ్చినట్లు చూపించి, అనంతరం భారీ మొత్తాలు పెట్టుబడి పెట్టేలా ప్రలోభపెట్టి మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఆన్‌లైన్‌లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, తెలియని లింకులు లేదా ఏపీకే ఫైళ్లను ఓపెన్ చేసి మోసపోవద్దని సూచించారు. పార్సిల్ లేదా కొరియర్ పేరుతో కూడా మోసాలకు పాల్పడుతున్నారని, అత్యాశకు పోయి సైబర్ నేరాల బారిన పడవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా సైబర్ నేరాల బారిన పడుతున్న వారిలో విద్యావంతులే అధికంగా ఉన్నారని, సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని గ్రామ స్థాయిలో ప్రజలకు చైతన్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రారంభించారు. సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరిస్తూ, నేరాలు జరిగిన తర్వాత వాటిని ఛేదించడానికే కాకుండా, నేరాలను ముందుగానే నివారించడంలో కూడా సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ తెలిపారు. మునిపల్లి మండలంలో నిర్వహించిన గ్రామ సభలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పాల్గొని మహిళల రక్షణ కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ అందిస్తున్న సేవల గురించి వివరించారు. గ్రామస్థులు చట్టాలపై అవగాహన కలిగి, చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, తాసిల్దార్ అశోక్, ఎంపీడీవో సౌమ్య, సిఐ సుమన్ కుమార్, ఎస్సై సోమేశ్వరి, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,గ్రామస్థులు, మహిళలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భూపాల్ రెడ్డి దంపతులకు కేసీఆర్ శు భాకాంక్షలు



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి జూన్ 6:** తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రొటెం స్పీకర్ వెన్నవరం భూపాల్ రెడ్డి, దంపతులు తమ 60వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా కేసీఆర్ దంపతులను కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్, శోభా దంపతులు భూపాల్ రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వారి దాంపత్య జీవితం మరింత సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు భూపాల్ రెడ్డి కుటుంబం పార్టీ అభివృద్ధికి అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ అభినందించారు. వెన్నవరం కుటుంబానికి రాజకీయంగా విశిష్ట స్థానం ఉందని పేర్కొన్న కేసీఆర్, భవిష్యత్‌లో కుటుంబ సభ్యులకు సముచితమైన రాజకీయ బాధ్యతలు, ఉన్నత అవకాశాలు కల్పించే దిశగా పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. కుటుంబ సభ్యులు కేసీఆర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. ఆదర్శ్ రెడ్డి, భారతీనగర్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, భూపాల్ రెడ్డి కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కల్హార్: ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో హరినందనరావు



**కల్హా ర్. 6.జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ మండలం దేవునిపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ (ముగ్నరేగా) లేదా స్థానిక ఉపాధి కార్యక్రమం) పనులను ఎంపీడీవో హరినందనరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గడ్డపార పట్టి కూలీలతో కలిసి పనిలో పాల్గొని వారిలో ఉత్సాహం నింపారు. ప్రభుత్వం అందిస్తున్న ఎటువంటి సదాశాన్ని వ్యవసాయ కూలీ లు కచ్చితంగా సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో ఉపాధి హామీ కూలీలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా స్థానిక ఆఫీ ఫీల్డ్ అసిస్టెంట్ ను గానీ సంప్రదించి తగిన చికిత్స పొందగలరని తెలిపారు.ఎంపీడీవో పనుల నాణ్యత, హాజరు వివరాలను సమీక్షించి. అవసరమైన సౌకర్యాలు అందించాలని స్థానిక అధికారులకు సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనులను వేగవంతంగా పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు.

## లోక్ అదాలత్‌తో వివాదాలకు ముగింపు

**కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి: న్యాయమూర్తి హేమలత**




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** కోర్టుల్లో ఏళ్లతరబడి సాగే వివా దాలను సామరస్యపూర్వకంగా పరిష్కరిం చుకునేం దుకు జాతీయ లోక్ అదాలత్ ఒక సువర్ణ అవకాశమని నర్సా పూర్ జూనియర్ సివిల్ జడ్జి, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ఎం.హేమలత పేర్కొన్నారు. ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ విజయవం తంపై శుక్రవారం ఆమె పోలీస్ అధికారుల తో సమీక్షించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. రాజీపడదగ్గ కేసుల్లో ఇరువర్గాలు పరస్పర అవగా హనతో సమస్యలను పరిష్కరించుకుని కలిసిమెలిసి జీవించాలన్నారు. లోక్ అదాలత్ తీర్పే అంతిమమని, దీనిపై అప్పీలు ఉండదని స్పష్టం చేశారు. గరిష్ఠ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా పోలీస్ అధికారులు చొరవ చూపాలని కోరారు. సమావేశంలో ఎస్ఐలు రంజిత్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, అరుణ, న్యాయవాది స్వరూప రాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# బీరంగూడ డివిజన్ లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సుడిగాలి పర్యటన..

అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి కాలనీలలో క్షేత్రస్థాయి పర్యటన..ప్రజల సమస్యలు తెలుసుకుంటూ.. పరిష్కారానికి చర్యలు..ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత..బీరంగూడ అయ్యప్ప దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ..అడ్డంకులు లేకుండా ఇసుక బావి బ్రిడ్జి నుండి బిహెచ్ఎల్ బస్ డిపో వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులు..ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి





**అమీన్ పూర్/ప్రజాజ్యోతి** బీరంగూడ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు, నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ.. నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. శనివారం బీరంగూడ డివిజన్ పరిధిలోని గ్రీన్ మెడోస్ కాలనీ, వందనపురి కాలనీ, జయలక్ష్మి నగర్, రాఘవేంద్ర కాలనీ, మారుతీ నగర్ కాలనీ, సృజన లక్ష్మీ నగర్ కాలనీలలో బల్దియా అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కాలనీలో ప్రధానంగా మౌలిక వసతులపై ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. ఇటీవల అమీన్ పూర్ మున్సిపాలిటీ.. సైబరాబాద్ కార్పొరేషన్ లో విలీనం కావడం మూలంగా నిధుల సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఇదే అంశంపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ను కలిసి మున్సిపాలిటీకి చెందిన మిగులు నిధులను వెంటనే మంజూరు చేయాలని సైతం విన్నవించడం జరిగిందని తెలిపారు. నూతన అభివృద్ధి పనుల కోసం వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. గ్రీన్ మెడోస్ కాలనీలో ఓపెన్ జిమ్, నూతన డివైడర్, సెంట్రల్ లైటింగ్, సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులకు అధికారులు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.



రాఘవేంద్ర కాలనీలో గల పోచమ్మ కుంట అభివృద్ధి కోసం అతి త్వరలో నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి చెరువు హద్దు లు నిర్ణయించడంతోపాటు.. అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. జయలక్ష్మి నగర్ కాలనీ ఫేజ్ కాలనీలో సొసైటీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు.

**అయ్యప్ప దేవాలయం అభివృద్ధికి సొంత నిధులు..**

బీరంగూడ గుట్ట పైన నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి దేవాలయ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. దేవాలయ నిర్మాణం పూర్తి చేసేందుకు అతి త్వరలో సొంత నిధులు అందించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులకు తెలిపారు. ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొందించడంలో భాగంగా నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 200 లకు పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు.

**ఇసుక బావి సిసి రోడ్డు పనుల పరిశీలన..**

బీరంగూడ డివిజన్ పరిధిలోని ఇసుక బావి బ్రిడ్జి నుండి బిహెచ్ఎల్ బస్ డిపో వరకు నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ అంశంలో ఎలాంటి అవంతరాలు ఎదురైన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే జీఎంఆర్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. సీసీ రోడ్డు నిర్మాణ అంశంలో బిహెచ్ఇఎల్ అధికారులు అభ్యంతరం చెప్పడంతో పనులు నిలిచిపోయాయని ఆయా కాలనీల వాసులు ఇటీవల ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం రోడ్డు పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. వందలాది కాలనీల ప్రజల సౌకర్యార్థం నిర్మిస్తున్న సిసి రోడ్డు అంశంలో బిహెచ్ఇఎల్ అధికారులు అభ్యంతరం తెలపడం శోచనీయమని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను వారం రోజుల్లో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆదేశించారు. ప్రజల కోసం ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అమీన్ పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, డిఈ వెంకటరమణ, విద్యుత్ శాఖ ఏడి సంజయ్, జలమండలి డిజిఎం శివ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆయా కాలనీల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## కల్హేర్ 'ముఖ రికగ్నిషన్'తో పెన్షనర్ల వెరిఫికేషన్.



**కల్హే ర్. 6.జూన్. ప్రజా జ్యోతి** కల్హేర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు ముఖ ఆధారిత గుర్తింపు ప్రక్రియ వేగంగా సాగుతోంది. పంచాయతీ కార్యదర్శులు నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మొబైల్ యాప్ ద్వారా తనిఖీలు పూర్తి చేస్తున్నారని అధికారులు తెలిపారు. ఇది ఒకరి పెన్షన్ మరో వ్యక్తి తీసుకురావడానికి అవకాశాన్ని తగ్గిస్తుందని, నకిలీ పథకాలు మరియు ద్వితీయ పెన్షన్లపై పూర్తిగా చెక్ పడుతుందని వారు చూచించారు.

## మిషన్ భగీరథ పైపులో పగిలి భారీగా నీరు వృథా; ప్రాంతాలకు తాగునీటి సంక్షోభం భయం.



**కల్హే ర్. 6.జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండలం కృష్ణాపూర్ శివారులో శనివారం మిషన్ భగీరథ తాగునీటి పైపులైన్ పగిలి నీరు భారీగా వృథా అయింది. స్థానికుల కథనాల ప్రకారం, విద్యుత్ స్థంభం నాటేందుకు ట్రాక్టరుతో గుంత తవ్వుతున్న సమయంలో భూగర్భంలోని పైపుతో తగిలి అది పగిలిపోయింది. ఈ ప్రమాదం వలన కృష్ణాపూర్, మెటు ట కుంట తండా, అలీఖాన్పల్లి గ్రామాలకు తాగునీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంట నే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, బంధం గల ఎంబీసి లేదా వాటర్‌బోర్డును సంప్రదించాలని పిరియస్థులు కోరుతు న్నారు. అధికారులకు ఫిర్యాదు. కల్హేర్ మిషన్ భగీరథ పైపులైన్ పగిలుటకు గల వారి పైన చర్యలు తీసుకొనగలరు. ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడగలరని ప్రజలు విజ్ఞప్తి చేయుచున్నారు.

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వాహన బోల్తా ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించారు !

రూ.5 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు.



కల్హే ర్. 6.జూన్ (ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా లోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని 161జాతీయ రహదారిపై నిజాంపేట్ మండలం: వాహనం బోల్తా పడి జరిగిన ప్రమాద లో మృతి చెందిన మాలి బాయి, రాములు కుటుంబాలను ఖేడ్ మండల మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి శనివారం సందర్శించారు. భూపాల్ రెడ్డి మృతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. పరిశీలన సమయంలో ఆయన ప్రభుత్వాన్ని ఆపద గ్రస్త కుటుంబాలకు తక్షణమే ఆర్థిక సహాయం ప్రకటించాలని ప్రభుత్వానికి మరియు స్థానిక శాసన సభ్యులకు కోరడం జరిగింది.ప్రమాదంలో ప్రాణం కోల్పో యిన కుటుం బాలకు రూ.5 లక్షల విడత, గాయపడిన వ్యక్తులకు వివిధంగా రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## నా గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దా..

– జల సంరక్షణ మన సంరక్షణగా

ముందుండాలి గ్రామస్తులందరూ

= సర్పంచ్ రాము యాదవ్




మనోహరాబాద్, జూన్ జీరో సిక్స్ (ప్రజా జ్యోతి) నా గ్రామం స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుతా జల సంరక్షణ మన సంరక్షణ గా గ్రామ ప్రజలు ముందుండాలని గ్రామ సర్పంచ్ నూకల రాము యాదవ్, అన్నారు. శనివారం గ్రామంలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ రాము యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో తడి పొడి చెత్త ప్రతి ఇంటి చుట్టుపక్కల శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని భూమిలోకి భూగర్భ జలాలు ఇంకుడు గుంతల ద్వారా ఎంతో ఉపయోగమని ఆయన తెలిపారు. రైతులు సేంద్రీయ పద్ధతిలో పంటలు సాగు చేసుకుంటే ఎంతో బాగుంటుందని ఆయన అన్నారు. రైతులు ఎక్కువగా ఫామ్ ఆయిల్ పంటలపై మొగ్గు చూపాలని ప్రజలను ఉద్దేశించి గ్రామసభలో పలువురికి అవగాహన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ ఏపిఎం ఆదినారాయణ, ఐకెపి సిసి కిషన్,,ఉప సర్పంచ్ బద్రి మాధవి వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులుఎల్ మే భాస్కర్, చింతల బాబు, చింతల రేణుక శేఖర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డు అభివృద్ధే ధ్యేయం

– ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో పలు పనులకు ప్రతిపాదనలు

– 12వ వార్డు కౌన్సిలర్ షారుక్ ఖాన్





నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 6: నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పలు మౌలిక వసతుల అభివృద్ధి పనులను ప్రతిపాదించినట్లు వార్డు కౌన్సిలర్ షారుక్ ఖాన్ తెలిపారు. వార్డులోని వివిధ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రయిన్లు, కల్వర్టులు, బోర్‌వెల్లు, హైమాస్ట్ లైట్లు, సింగిల్ ఫేజ్ మోటార్ల ఏర్పాటు వంటి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతికి సమర్పించి, అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మన్నేపూర్ రవి ఇంటి నుంచి గణేష్ ఆలయం వరకు, మన్నేపూర్ రాజు ఇంటి నుంచి పోలీస్ స్టేషన్ రోడ్డు వరకు సీసీ రోడ్లు, సీసీ డ్రయిన్ల నిర్మాణాన్ని ప్రతిపాదించినట్లు తెలిపారు. అలాగే అలీమ్ పటేల్ ఇంటి నుంచి పాత బావి వరకు బోర్‌వెల్, హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి గేట్ ఎదురుగా హరిలాల్ ప్రాంతంలో సీసీ డ్రయిన్, కల్వర్ట్, సీసీ రోడ్డు నిర్మాణ పనులతో పాటు కిష్టయ్య మాస్టర్ గల్లీ, ఆసుపత్రి గేట్ ప్రాంతాల్లో కొత్త సింగిల్ ఫేజ్ మోటార్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. మక్సూద్ ఖాన్ ఇంటి నుంచి ఎజాజ్ ఇంటి వరకు సీసీ డ్రయిన్, కల్వర్ట్ నిర్మాణాన్ని కూడా ప్రణాళికలో చేర్చినట్లు పేర్కొన్నారు. కిష్టయ్య మాస్టర్ ప్రాంతంలో హైమాస్ట్ లైట్, సీసీ డ్రయిన్ నిర్మాణం, అక్బర్ బైక్ మెకానిక్ ఇంటి నుంచి పెద్ద మసీదు వరకు కల్వర్ట్, సీసీ రోడ్డు నిర్మాణం, పెద్ద మసీదు నుంచి కాశీనాథ్ మందిరం ఎదురుగా వరకు సీసీ డ్రయిన్, కల్వర్ట్, సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రతిపాదిత జాబితాలో చేర్చినట్లు వివరించారు. నిసార్ ఇంటి నుంచి హరిలాల్ ఇంటి వరకు డ్రయిన్ నిర్మాణం, షానవాజ్ ఖాన్ ఇంటి నుంచి అక్బర్ బైక్ మెకానిక్ ఇంటి వరకు సీసీ డ్రయిన్, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. శంకరప్ప పటేల్ ప్రాంతంలో సింగిల్ ఫేజ్ మోటార్, హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేయనుండగా, మంగలి పాండు నుంచి షహేదా ఇంటి వరకు సీసీ డ్రయిన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రతిపాదించారు. ఖురేషీ కమ్యూనిటీ హాల్ వద్ద హైమాస్ట్ లైట్ ఏర్పాటు, ఖురేషీ మసీదు నుంచి పోలీస్ స్టేషన్ వరకు సీసీ డ్రయిన్ నిర్మాణం, ముత్యాల సురేష్ ఇంటి ఎదురుగా హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. టీ అంజయ్య ఇంటి నుంచి గణేష్ ఆలయం ఎదురుగా వరకు సీసీ డ్రయిన్ నిర్మాణంతో పాటు డీలర్ వాహిద్ ప్రాంతంలో హైమాస్ట్ లైట్, సింగిల్ ఫేజ్ మోటార్ ఏర్పాటు పనులు కూడా ప్రతిపాదిత జాబితాలో ఉన్నాయని పేర్కొన్నారు. వార్డులో మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచి ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ఈ అభివృద్ధి పనుల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్ సహకారంతో 12వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# సంగారెడ్డి లో మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు అందజేసిన జగ్గారెడ్డి





ప్రజా జ్యోతి ప్రతినిధి:టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యం లో చిన్నారులకు విడతలవారీగా సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పటి వరకు 400 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేసిన జగ్గారెడ్డి శనివారం మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేశారు. చిన్నారుల్లో ఉత్సాహం, ఆరోగ్యం, చదువు పట్ల ఆసక్తి పెంచడమే లక్ష్యంగా జగ్గారెడ్డి ఈ కార్యక్రమం చేపడుతున్నారు. స్థానిక పిఎస్ఆర్ గార్డెన్ లో ఈ సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రతీ ఒక్క చిన్నారికి జగ్గారెడ్డి స్వయంగా సైకిల్ అందజేశారు. ఐదు సంవత్సరాలు మొదలుకుని 15 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు సైకిళ్ళు అందజేశారు. చిన్నారులకు, బాలురకు, బాలికలకు ప్రత్యేకంగా సైకిళ్ళు అందజే శారు. గత వారం టోకెన్ లు ఇచ్చిన వారికి శనివారం సైకిళ్ళు పం పిణీ చేశారు. టోకెన్ లు లేని చిన్నారుల కు మరోసారి సైకిల్ లు పంపిణీ చేసేందుకు వీలుగా అందరి చిన్నారుల ఆధార్ కార్డు, పేరెంట్స్ ఫోన్ నెంబర్స్ తో కూడిన వివరాలు తీసుకోవాలని జగ్గారెడ్డి నిర్వాహకులకు సూచించారు. సైకిళ్ళు రాని చిన్నారులు ఎవరు ఆందోళన పడవద్దని, పేర్లు నమోదు చేసుకున్న వారందరికీ సైకిళ్ళు పంపిణీ చేస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, మహేష్ , సుదీప్ తదితరులు పాల్గొన్నారు

# పక్షుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత








**చెట్లు నాటి నీటి వనరులను కాపాడాలి**

**పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం అవసరం**

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్ (ప్రజాజ్యోతి)జూన్ 06 :** ప్రకృతి పరిరక్షణ, పక్షుల సంరక్షణపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో బర్డ్ వాక్ కార్యక్రమం నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. శనివారం పోచారంలోని డిబిసిలో నిర్వహించబడే బర్డ్ వాక్‌లో డీఎఫ్ఓ జోజి ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బందితో చేపట్టిన ఈ కార్యక్రమంలో మెదక్ డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, తో కలిసి అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జెండాతో ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్, డీఎఫ్ఓ జో.జి పోచారంలోని డిబిసిలో నాలుగు కిలోమీటర్ల బర్డ్ వాక్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అటవీ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా బర్డ్ వాక్ నిర్వహించడం జరిగిందన్నారు పోచారం ల్యాండ్‌స్కేప్ యొక్క గొప్ప పక్షి వైవిధ్యం మరియు సహజ వారసత్వం పట్ల ప్రశంసను ప్రోత్సహించడానికి, బర్డ్ వాక్ నిర్వహించామన్నారు.పోచారం జలాశయం , అభయారణ్యం చుట్టూ ఉన్న పోచారం ప్రాంతం, వలస నీటి పక్షులు, కొంగలు, ఐబిస్‌లు, బాతులు అనేక అటవీ ప్రాంతాలతో సహా విభిన్న పక్షి జీవనానికి ప్రసిద్ధి చెందిందన్నారు. ఇది ఒక ముఖ్యమైన పక్షి వీక్షణ గమ్యస్థానంగా నిలుస్తుందనీ ప్రకృతి ప్రేమికులు, విద్యార్థులు, అధికారులు పాల్గొని వివిధ రకాల పక్షులను విక్షించాలని , పక్షుల జీవన విధానం, వలస పక్షుల ప్రాముఖ్యత, పర్యావరణ సమతుల్యతలో వాటి పాత్ర గురించి ,పక్షుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా చెట్లు నాటడం, నీటి వనరులను కాపాడడం, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం అవసరం అన్నారు, ప్రకృతిని దగ్గరగా ఆస్వాదిస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవడానికి బర్డ్ వాక్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ లు బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్యాణలక్ష్మి




**ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్**

**115 మందికి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 06 :** పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించేం దుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలు చేస్తున్నట్లు మెదక్ నియోజకవర్గ శాసనసభ్యు లు మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.శనివారం చిన్న శంకరంపేట్ మండలంలో రాదేశాం ఫంక్షన్ హాల్‌లో మండలంలోని లబ్ధిదారులకు మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మొత్తం 115 మంది లబ్ధిదారులకు రూ.1,05,12,480/- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం అందేలా చర్యలు తీసుకుంటున్నాం. లబ్ధిదారులందరూ ఈ సహాయాన్ని సద్వినియో గం చేసుకోవాలి" అని అన్నారు.ఈ కార్యక్ర మంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆడపడుచు వివాహానికి అండగా నిలిచిన అక్బర్ పాషా



**టేక్మాల్ (ప్రజాజ్యోతి) జూన్ 07:** మండలంలోని కుసంగి గ్రామ నిరుపేద వివాహానికి దనూర గ్రామానికి చెందిన అక్బర్ పాషా అండగా నిలుస్తూ శనివారం చేయుతనందించారు. కుసంగి గ్రామానికి చెందిన మహమ్మద్ ఆరిఫ్ కుమార్తె వివాహం ఈనెల 7వ తారీఖున జరగనుంది. ఆర్థిక ఇబ్బందులతో సతమ తమవుతున్న వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు అక్బర్ బాషా ముందుకు వచ్చి రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందించి ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఆడపడుచు వివాహానికి అండగా నిలిచిన అక్బర్ పాషా ను పలువురు అభినం దించారు.ఆయనకు ఆరిఫ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ధాన్యం దిగుమతిని వేగవంతం చేయాలి

షుగర్ ఫ్యాక్టరీలో అదనపు కలెక్టర్ తనిఖీ



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** నర్సాపూర్ పురపాలక పరిధిలోని షుగర్ ఫ్యాక్టరీలో జరుగుతున్న ధాన్యం దిగుమతి ప్రక్రియను అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించారు. శనివారం ఆయన ఆర్డీవో రామకృష్ణ, తహసీల్దార్ కృష్ణతో కలిసి ఫ్యాక్టరీని సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యం లారీలను ఎక్కడా నిలిపివేయకుండా త్వరితగతిన దిగుమతి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్ష సూచనల నేపథ్యంలో ధాన్యం తడవకుండా మిల్లుల యాజమాన్యాలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, తూకాల్లో పారదర్శకత పాటించాలని సూచించారు. పరిశీలనలో పురపాలక, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే వార్డు సభలు

**పురపాలక సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**మున్సిపల్ కమిషనర్ సాయికుమార్, ప్రజా ప్రతినిధులు**



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పురపాలక సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ పుర పాలక అధికారులు, ప్రజాప్రతినిధులు కోరారు. క్షేత్రస్థాయి లోనే సమస్యల పరిష్కారానికి వార్డు సభలు చక్కని వేదికని అభిప్రాయపడ్డారు. పట్టణంలో 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ మాచు నూరి లక్ష్మి, కమిషనర్ సాయికుమార్ ఆధ్వర్యంలో 3, 10, 11, 14 వార్డుల్లో సభలు నిర్వహించి, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈనెల 8, 10 తేదీల్లో మిగతా వార్డుల్లో సభలు ఉంటాయని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అఫ్రీన్, బుల్లెట్ రాజు, నిరంజన్ దాస్, దుర్గప్పగారి సరళ, మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, ప్రజా ప్రతినిధులు నాగరాజు గౌడ్, మెప్మా సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**జిల్లా వ్యాప్తంగా 80,391 మంది రైతుల నుంచి**

**3,67,685,080 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు**

**62,363 మంది రైతుల అకౌంట్లో**

**664,67 కోట్ల రూపాయలు చెల్లింపులు పూర్తి జిల్లా**

**వ్యాప్తంగా 256 కొనుగోలు కేంద్రాలు మూసివేత**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 06:** ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా 80,391 మంది రైతుల నుంచి 3,67,685,080 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి,62,363 మంది రైతుల అకౌంట్లో 664,67 కోట్ల రూపాయలు చెల్లింపు చేశామన్నారు.జిల్లా వ్యాప్తంగా 256 కొనుగోలు కేంద్రాలు మూసివేసినట్లు శని వారం ఒక ప్రకటన తెలిపారు. రైతులు అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

# జిల్లా ఆర్థిక వృద్ధి రేటులో మెదక్ జిల్లా దూసుకుపోతుంది

**గడిచిన ఆర్థిక సంవత్సరం లో 5607.28 కోట్ల రుణాల పంపిణి.**

**లక్ష్య సాధన లో 85.05 శాతం పూర్తి**

**రైతులకు, మహిళా సంఘాలకు పెద్దపీట**

**పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి.**

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఆదేశం.**









**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 06:** గడిచిన ఆర్థిక సంవత్సరంలో 5607.28 కోట్ల రూపాయల రుణాలు పంపిణీ చేసినట్లు .లక్ష్య సాధన లో 85.05 శాతం పూర్తి చేసినట్లు జిల్లా ఆర్థిక వృద్ధి రేటు లో మెదక్ జిల్లా దూసుకుపోతుందని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా స్థాయి జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్ష సమావేశం లో (డీసీసీ /డీఏల్ ఆర్సీ) కన్వీనర్ ఏల్ డి ఎం బాపూజీ వివిధ బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు అందడంలో బ్యాంకులు పాత్ర అత్యంత కీలకం అని గత ఏడాది నిర్దేశించిన లక్ష్యంలో 85.05 శాతం పూర్తి చేయడం బ్యాంకర్ల పనితీరును అర్థం పడుతుంది అని వ్యవసాయం స్వయం సహాయక సంఘాలు సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల రంగాల కు ప్రాధాన్యత నేస్తూ పంపిణీ చేసిన ఈ రుణాలు జిల్లాలో ఆర్థిక స్వాలంబ నకు దోహదపడుతు న్నాయి అని అన్నారు. గత ఆర్థిక సంవత్సరం లాగానే ఈ ఆర్థిక సంవత్సరం కూడా బ్యాంకర్లు మరియు జిల్లా అధికారులు సమన్వయం తో పనిచేసి 100% రుణ లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు.రైతులు తమ పంట రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకొనేలా వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి బ్యాంకర్లు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. నిర్వహిం చాలని ఆదేశించారు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖల ద్వారా అందించే రుణాల దరఖాస్తులను పెండింగ్లో పెట్టకుండా త్వరగా పరిష్కరించాలని సూచించారు. యువతకు ఉపాధి కల్పించే పీఎం ఈజిపి పీఎం విశ్వకర్మ వంటి పథకాలపై బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. రికవరీపై శ్రద్ధ వహించాలి రుణాలు ఇవ్వడమే కాకుండా ఇచ్చిన రుణాలు సకాలం లో తిరిగి వసూలు అయ్యేలా చూడాలని అధికారులకు ఆయన ఆదేశించారు స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాలను వ్యాపారుల అభివృద్ధికి వాడుకోవాలని సకాలంలో చెల్లించి బ్యాంకు స్తంబంధా లు కలిగి ఉండాలని పిలుపు నిచ్చారు.అంతకుముందున ఏల్ డిఎం బాపూజీ గణాంకా లను వెల్లడించారు. జిల్లా ఆర్థిక వృద్ధి రేటు లొ మెదక్ జిల్లా దూసుకు పోతుంది. గడిచిన ఆర్థిక సంవత్సరం లొ నిర్దేశించుకున్న రుణ లక్ష్యాలను చేరుకోవడంలో బ్యాంకర్లు జిల్లా యంత్రాంగం సమ న్వయం తో పనిచేశాయని. 12 నెలల కాలంలోనే (ఏప్రిల్ 2025 నుండి మార్చి 2026 ) రూపాయలు 5607.28 కోట్ల రూపాయలు వివిధ రంగాలకు వివిధ రంగాలకు మంజూరు చేయడం గమనర్హం అని, జిల్లా స్థాయి జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్ష సమావేశం లో (డీసీసీ /డిఎల్ ఆర్సీ) కన్వీనర్ ఏల్ డి ఎం బాపూజీ గారు ఈ గణాంకా లను వెల్లడించారు. రంగాల వారీగా రుణాల పంపిణీ తీరు మంజూరైన నిధులు వ్యవసాయం అనుబంధ రంగాలు - 3580.08 కోట్లు. ఎం ఎస్ ఎం ఈ రంగం. - 462.17 కొట్లు,ఎస్ హెచ్ జి మహిళా సంఘాలు- 539.28 కోట్లు, గృహ రుణాలు. - 25.7 కోట్లు, విద్య రుణాలు. - 3.4 కోట్లు. ఇతర రంగాల మొత్తం - 1403.39 కోట్లు.లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు.బ్యాంకింగ్ రంగంలో పెరుగుతున్న మోసాల దృశ్య వినియోగదారులకు భద్రత కల్పించేందుకు కేవైసీ సురక్షిత బ్యాంకింగ్ కు మీ తొలి అడుగు పేరుతో జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులునిర్వహించినట్లు తెలిపారు పాత ఖాతాలో పేరుకుపోయిన లేదా క్లైమ్ చేయని డిపాజిట్ల వివరాలను తెలుసుకో వడానికి గూగుల్ ఉద్గం పోటోలను ఉపయోగించు కోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ ఖాతాదారుల ఆధార్ పాన్ కార్డులతో తమ ఖాతాలను అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో , ఆర్బిఐ ప్రతినిధి శ్రీనివాస్ ,ఎల్ డి ఎం బాపూజీ నాబార్డ్ డీడీఎం కృష్ణ చైతన్య వివిధ బ్యాంకులో ఏజీఎంలు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మరో రెండు రోజుల్లో రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

**జూన్ 9న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్య ఆర్టీసి బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి తగిన చర్యలు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**





**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 06 :** మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రి యను మరింత వేగవంతం గా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణా రావు కలెక్టర్లను అదేశించారు.శనివారం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వరి కొనుగోలు ప్రక్రియ, జూన్ 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డి ఎం సివిల్ సప్లై నిత్యానంద్, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ నగేష్, హాజ రయ్యారు.జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల నుంచి తూకం వేసిన వడ్లు వెనువెంటనే లారీల్లో మిల్లులు, గోదాములకు తరలించాలన్నారు. ఒండు మూడు రోజుల్లో కొను గో లు ప్రక్రియ పూర్తి అయ్యే విధంగా చూడాలని సూచించారు. జూన్ 9వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం జిల్లాల్లోని అన్ని బస్సులు ఆయా మండలాల నుంచి మహిళా సంఘాల సభ్యులను తీసుకొని సాయంత్రం 4 గంటల లోపల హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కి చేరుకునే విధంగా చూడాలని సూచించారు. మహిళలకు మార్గమధ్యలో భోజనాలు, తాగు నీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు.నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని జాగ్రత్తలు పాటించాల న్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విద్యా శాఖ ఏడీ శ్రీనివాస్, డీసీఓ కరుణ, ఏసిపి భీం శర్మ, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్లాల్లో ధాన్యం రోడ్లపై రైతాంగం...

**అన్నదాత ఆగమాగం వరి పంట పండించడమే పాపమా.......**

**లారీలు రాక.. రోడెక్కిన రైతుల ధర్నాలు అధికారుల నిర్లక్ష్యంతోనే....కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల కన్నీటి పర్యంతం.... చిన్నగనాపూర్ గ్రామ ప్రజలు లారీల కోసం ధర్నా...**





**కొల్చారం(ప్రజాజ్యోతి)జూన్ 6:** రైతులు ఆరుగాలం కష్టపడ్డ చమట నీరు గారి పోతుంటే రైతాంగము కన్నీటి పర్యంతమైంది.అధికారుల అలసత్వం పై ఆగ్రహించిన రైతులు రోడ్డు ఎక్కవలసిన పరిస్థితులు ఎదురయ్యాయి. పంటలు పండించడమే పాపమా దేవుడా అంటూ కొల్చారం మండలంలోని చిన్నగనాపూర్ గ్రామం లో ప్రాథమిక సొసైటీ ముందు మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారిపై గ్రామ రైతులు లారీల కోసం శనివారం ఉదయం ధర్నా చేశారు. ఓవైపు వర్షాలు మరోవైపు లారీల కొరత ఇదేం గోస అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తాము వరి పంట పండించడమే పాపమా దేవుడా అంటూ వారి బాధను వెల్లబోసుకు న్నారు. వరి పంటను కోసి రెండు నెలలు అవుతు న్నప్పటికీ కూడా ఇప్పటివరకు ధాన్యము కొనుగోలు వద్ద, లారీలు లేక తూకం వేయడం లేదని తూకం వేసిన మూడువేల బస్తాలు ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లారీలు రాక ఒకతిప్పలు సాయంత్రం అయితే చాలు గుండె పగిలేలా బాధపడుతున్నామంటూ రైతులు తెలిపారు. ధర్నా చేసిన విషయము తెలుసుకున్న కొల్చారం ఎస్సై అహ్మద్ మోహినోద్దీన్ చిన్న ఘనాపూర్ గ్రామానికి చేరుకుని రైతులను శాంతించే ప్రయత్నం చేయగా రైతులు మాత్రం ఏ మాత్రం తగ్గకుండా రోడ్డుపైనే కూర్చున్నారు. వెంటనే ఎస్సై కొల్చారం తహసిల్దార్ తో మాట్లాడుతానని మీ సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని అలాగే అన్లోడింగ్ అయ్యేలా లారీలు వచ్చేలా చూస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మంద నాగయ్య, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బొబ్బిలి సందీప్ కుమార్, డైరెక్టర్ సోమ నర్సింలు, మాజీ వార్డు మెంబర్ కమ్మరి మల్లేశం, వడ్ల ఉదయ్ కిరణ్ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్యే

**ఎమ్మెల్యే కు గిరిజనుల కృతజ్ఞతలు**





**మెదక్ (ప్రజాజ్యోతి)** జూన్ 06 : మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు తన దాతృత్వాన్ని చాటారు. నెలల తరబ డిగా గ్రామస్థులు ఎదు ర్కొం టున్న తాగునీటి సమ స్యను తన సొంత నిధులతో తాగు నీటి బోరు వేయించి పరిష్కరించారు. నీరు పుష్కలంగా పడడంతో స్థానిక గిరిజన ప్రజలు గ్రామస్థులు ఇక నీటి సమస్య తీరిందంటూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. వివరాల్లోకి వెళితే చిన్నశంకరంపేట మండలం కోరివిపల్లి తాండ, మాందాపూర్, పట్టి గడ్డ తండాలలో (ఎంఎస్ ఎస్ ఓ) ద్వారా తమ సొంత నిధులతో ఏర్పాటు చేసిన నూతన బోరు మోటార్లను శనివా రం ఎమ్మెల్యే ప్రారంభించారు. చిన్న శంకరంపేట మండలం మండలం కోరివిపల్లి తాండ, మాందాపూర్, పట్టి గడ్డ తండాలలో గిరిజనులకు తాగునీటి సమస్య నెలకొన్న సందర్భంలో. బోరులో నీరు రావడం నిలిచిపోవడంతో గ్రామస్థు లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఇటీవల గ్రామస్థు లు నియోజకవర్గ శాసనస భ్యులు మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి తీసుకెళ్లడం తో ఆయన వెంటనే స్పందించి తన సొంత నిధులతో గ్రామంలో తాగు నీటి బోరు వేయించారు. నీరు పుష్కలంగా పడడంతో ఎమ్మెల్యే మైనంపల్లి పూజలు . నిర్వహించి ప్రారంభించారు తమ గ్రామంలో నెలకొన్న తీగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావును స్థానికులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ నియోజకవ ర్గంలోని ఏ ఒక్క గ్రామం, తండా కూడా తాగునీటి సమస్యతో బాధపడకుండా చూడటమే నా లక్ష్యం. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎప్పుడూ ముందుం టాను" అని అన్నారు.వేసవిలో తండాల ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతు న్నారని తెలుసుకుని వెంటనే సొంత నిధులతో బోరు మోటార్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బోరు మోటాం ప్రారంభంతో స్థానిక గిరిజన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తాగునీటి సమస్య తీర్చినందుకు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, , అధికారు లు, నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతుల మేలకోసమే రాజీనామా చేశా పిఎసి ఎస్ చైర్మన్ ప్రజా జ్యోతి కథానాయక స్పందన...





- వర్షం మొదలు కావడంతో లారీలో వాట్ల నింపకాలు
- పిఎసిఎస్ చైర్మన్ రాజీనామాతో స్పందించిన అధికారులు

**మనోహరాబాద్, జూన్ జీరో సిక్స్ (ప్రజా జ్యోతి)** రైతుల మేలకోసమే రాజీనామా చేశానని పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి కథనానికి స్పందించిన అధికారులు శనివారం ప్రచురితమైన కథనానికి వడ్ల కొనుగోలు కేంద్రంలో లారీలతో వడ్లను రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రైతులకు మేలు చేయాలని రాజీనామా చేసిన పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి అన్నారు. మూర్ఖశిర కార్తె వస్తుండడంతో వర్షాలు వచ్చే అవకాశం ఉంది అందుకని రైతుల మేలుకోసమే పోరాడుతున్న కొందరు అధికారులు కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తన ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని వాక్యానించారు. రైతులకు మేలు చేస్తే ఎప్పటికీ రుణపడి ఉంటానని మెట్టు బాలకృష్ణారెడ్డి ప్రకటనలు తెలిపారు.

# కౌడిపల్లి సీహెచ్‌సీని త్వరగా ప్రారంభించాలి





ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసిన సుహాసిని రెడ్డి, చంద్రం కృష్ణ గౌడ్



**కౌడిపల్లి ప్రజా జ్యోతి, జూన్ 6:** కౌడిపల్లి మండల కేంద్రంలో నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)ను త్వరితగతిన ప్రారంభించి నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాల యంలో మంత్రి కార్యాలయంలో మర్యా దపూర్వకంగా కలిసిన వారు కౌడిపల్లి సీహెచ్‌సీ పరిస్థితిని వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 50 పడకల ఆసుపత్రి మంజూరైనా, పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిర్మాణ పనులు నత్తనడకన సాగాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిర్మాణ పనులు వేగవంతమై పూర్తయ్యాయని, ప్రస్తుతం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నట్లు మంత్రికి వివరించారు. అలాగే తమ విజ్ఞప్తి మేరకు గతంలో కౌడిపల్లి సీహెచ్‌సీకి డయాలసిస్ కేంద్రాన్ని అదనంగా మంజూరు చేయించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామిని కూడా కలిసి ఆసుపత్రి ప్రారంభానికి సంబంధించిన అంశాలను వివరించినట్లు పేర్కొన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తే కౌడిపల్లి మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, ముఖ్యంగా నిరుపేద రోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని వారు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కౌడా శ్రీనివాస్ గుప్తా, విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం నాయకులు పుండరీకం గౌడ్, కౌడిపల్లి గౌడ సంఘం అధ్యక్షులు చంద్రం కిషోర్ గౌడ్, వార్డు సభ్యులు దేవేందర్, లక్ష్మీ శరత్ కుమార్, అజ్మీర్ రమేష్ మురళి నాయక్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు రాగుల భూమయ్య పటేల్, మండల కాంగ్రెస్ నాయకులు ఓబులాష్ రమేష్ గౌడ్, నాళ్ల వెంకటేశం గుప్తా, ఆరిఫ్, దర్జీ రమేష్, సుజిత్ గౌడ్ సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతో రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారు : హరీశ్ రావు

**హైదరాబాద్ :** పాలమూరు ప్రాజెక్టు సందర్శనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు గట్టి కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డివి "మతిలేని మాటలు" అంటూ ఆయన తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. బీఆర్ఎస్ చేపట్టబోయే పాదయాత్ర భయంతోనే సీఎం రేవంత్ రెడ్డికి నిద్ర కరువైందని, సాగునీటి ప్రాజెక్టులపై తమను విమర్శించే నైతిక హక్కు ఆయనకు లేదని స్పష్టం చేశారు. "అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరుకు చేసిందేమీ లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణకు తీవ్ర ద్రోహం చేస్తున్నారు. అందుకే ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ 75 శాతం కృష్ణా నీటిని వాడుకుంటే, తెలంగాణ కేవలం 25 శాతానికే పరిమితమైంది" అని హరీశ్ రావు ఆరోపించారు. ఈ వైఫల్యానికి గానూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు పరిధిలో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని గుర్తుచేశారు. పాలమూరు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందని, రాబోయే రోజుల్లో కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని మళ్లీ ఓడించి, పాలమూరు గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తామని హరీశ్ రావు ధీమా వ్యక్తం చేశారు.

**ఏపీతో చర్చలు లేవు**

పాలమూరు ప్రాజెక్టు సందర్శన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా, గోదావరి జలాల పంపకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే తెలంగాణ ప్రజలకు శుభవార్త చెబుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, ఏపీతో చర్చలు జరిపినా రాష్ట్ర చట్టబద్ధమైన వాటాలో ఒక్క చుక్క నీటిని కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాము 'పంచాయతీ' కంటే 'పరిష్కారానికే' ప్రాధాన్యత ఇస్తామని... పాలమూరు, డిండి పెండింగ్ ప్రాజెక్టులకు క్లియరెన్స్ వస్తేనే మిగతా చర్చలు ముందుకు సాగుతాయని తేల్చి చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు జిల్లా తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని సీఎం మండిపడ్డారు. గత ప్రభుత్వం కనీసం భూసేకరణ పనులను కూడా పూర్తి చేయకపోవడం వల్లే ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేకపోయారని విమర్శించారు. కష్టకాలంలో కేసీఆర్‌ను ఆదుకున్న పాలమూరును అధికారంలోకి వచ్చాక ఆయన పట్టించుకోవడం మానేశారని ఆరోపించారు. వలసల జిల్లా అయిన పాలమూరును సస్యశ్యామలం చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న సీఎం.. ఈ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటున్నట్లు హామీ ఇచ్చారు

## తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం

**హైదరాబాద్ :** తెలంగాణలోని పలు జిల్లాలలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వాన కారణంగా అనేక చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు పట్టణాలు, గ్రామాల్లో రహదా రులపై వర్షపు నీరు ఉధృతంగా ప్రవహించడంతో సాధారణ జనజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్, కరీంనగర్ పట్టణం, హుజూరాబాద్, సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలతో పాటు ములుగు జిల్లాలోని మల్లంపల్లి, వెంకటాపూర్, ములుగు మండలాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. పలుచోట్ల రోడ్లు వాగులను తలపించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి.

## విద్యపై దృష్టి సారించి సోషల్ మీడియాపై దృష్టి తగ్గించాలి..

**చిగురుమామిడి, జూన్ 6:** యువత విద్యపై దృష్టి సారించి సోషల్ మీడియా వాడకాన్ని తగ్గించాలని చిగురుమామిడి ఎంపీడీవో రామ్మోహన్ చారి అన్నారు. చిగురుమామిడి మండలంలోని ముల్కనూరు, రామంచ, గునుకులపల్లి, ముదిమాణిక్యం, ఓగులాపూర్

## పుప్పాలగూడలో 198 ఎకరాల ప్రభుత్వ భూమికి కంచె

**హైదరాబాద్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైడ్రా ఒక భారీ ఆపరేషన్‌కు శ్రీకారం చుట్టింది. దశాబ్దాలుగా వివాదాల్లో నలుగుతూ, కబ్జాదారుల కబంధ హస్తాల్లో చిక్కుకునే ప్రమాదంలో ఉన్న అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని రక్షించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ-ఖాజాగూడ సరిహద్దుల్లో ఉన్న 198 ఎకరాల ప్రభుత్వ భూమిని శుక్రవారం హైడ్రా తన ఆధీనంలోకి తీసుకుంది. సుమారు రూ.30,000 కోట్ల విలువ చేసే ఈ భూమిలో 250 కోట్ల సంవత్సరాల నాటి అరుదైన చారిత్రక రాతి గుట్టలు కూడా ఉండటం విశేషం. ఈ ఆపరేషన్‌తో అమూల్యమైన ప్రకృతి, చారిత్రక సంపదకు హైడ్రా రక్షణ కవచం ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం హెచ్ఎండీఏకు కేటాయించిన ఈ భూమిలో అద్భుతమైన రాతి శిలలు, గుహలు, పచ్చని చెట్లు ఉన్నాయి. ఈ చారిత్రక సంపదను కాపాడాలంటూ 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు దశాబ్దాలుగా న్యాయపోరాటం చేస్తున్నారు. వారి పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, 2019లోనే ఈ రాతి గుట్టలతో పాటు ప్రభుత్వ భూమిని సంరక్షించాలని మున్సిపల్, రెవెన్యూ శాఖలను ఆదేశించింది. అయితే, హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయడంలో జాప్యం జరగడంతో భూమి కబ్జాకు గురయ్యే ప్రమాదం ఏర్పడింది. దీంతో 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో పర్యటించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి సంయుక్తంగా సర్వే నిర్వహించి, భూమిని ప్రభుత్వ ఆస్తిగా నిర్ధారించుకున్నారు. అనంతరం శుక్రవారం పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం.. సర్వే నంబర్ 452/1లో 174 ఎకరాలు, 454/1లో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఓవర్‌ల్యాప్ సమస్యల కారణంగా 63.05 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు చెందినదిగా గుర్తించి, మిగిలిన భూమిలో దేవాలయాలకు 5 ఎకరాలు, దర్గాకు 5 ఎకరాలు కేటాయించగా, నికరంగా 200 ఎకరాల హెచ్ఎండీఏ భూమిని హైడ్రా కాపాడింది. ఈ ఆపరేషన్‌పై 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. సహజ సిద్ధమైన వ్యూ పాయింట్లు, చారిత్రక గుట్టలను కాపాడి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసినందుకు హైడ్రాను అభినందించారు. స్థానిక ప్రజలు, పర్యావరణ ప్రేమికులు సైతం ప్రభుత్వ చొరవను కొనియాడారు. ఇదే సమయంలో, ఈ గుట్టలను ఆనుకుని ఉన్న భగీరథమ్మ చెరువును కూడా హైడ్రా పునరుద్ధరిస్తోంది. ఒకవైపు ఎత్తైన కొండలు, మరోవైపు జలకళతో నిండిన చెరువుతో ఈ ప్రాంతం భవిష్యత్తులో ఒక అద్భుతమైన పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## టీజీపీఎస్సీ నుంచి మరో ఉద్యోగ ప్రకటన

**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) వరుసగా శుభవార్తలు అందిస్తోంది. కమిషన్ పునర్వ్యవస్థీకరణ తర్వాత నియామక ప్రక్రియలో స్పష్టమైన వేగం కనబరుస్తూ, కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే రెండో కీలక ఉద్యోగ ప్రకటనను జారీ చేసింది. రాష్ట్ర విద్యాశాఖలో పరిపాలన, పర్యవేక్షణను బలోపేతం చేసే లక్ష్యంతో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ (డీవైఈవో), గెజిటెడ్ హెడ్ మాస్టర్ (గ్రేడ్-1 పోస్టుల భర్తీకి అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24 గెజిటెడ్ స్థాయి పోస్టులను భర్తీ చేయనున్నట్లు టీజీపీఎస్సీ ప్రకటించింది. చాలాకాలంగా ఖాళీగా ఉన్న ఈ ఉన్నత స్థాయి పోస్టులను భర్తీ చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థల పనితీరును మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నియామకాలు విద్యా వ్యవస్థలో క్షేత్రస్థాయి పర్యవేక్షణను పటిష్టం చేయడానికి దోహదపడతాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల అర్హతలకు సంబంధించి కమిషన్ స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. 2026 జులై 1 నాటికి అభ్యర్థుల వయస్సు తప్పనిసరిగా 18 ఏళ్లు నిండి ఉండాలి. గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లుగా నిర్ణయించారు.

# "తీర్పు చెప్పింది కోర్టు.. తీర్పు తిప్పింది ఏడీ"





'చెరువులో చేపలు చస్తున్నా.. కదలని అధికారుల మనసు"

"హక్కు ఉంది.. హైకోర్టు ఉంది.. అయినా చేపలు పట్టే భాగ్యం లేదు"

"ఒక చెరువు - రెండు జిల్లాలు - న్యాయం కోసం నలిగిపోతున్న బతుకులు"



**అల్లాదుర్గం, జూన్ 6 (ప్రజాజ్యోతి)** "చట్టం అందరికీ సమానం" అనే మాట గడి పెద్దాపూర్ మత్స్య కార్మికులకు మాత్రం వర్తించడం లేదు. చేపలు పట్టే హక్కు ఉందని హైకోర్టు తీర్పు ఇచ్చినా, జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినా, మత్స్యశాఖ ఏడీ (అసిస్టెంట్ డైరెక్టర్) మాత్రం అనుమతులు ఇవ్వకపోవడంతో 40 కుటుంబాలు రోడ్డున పడ్డాయి. అల్లాదుర్గం మండలం గడి పెద్దాపూర్ గ్రామానికి చెందిన మత్స్యకార్మిక సొసైటీకి గ్రామంలోని పెద్ద చెరువులో చేపలు పట్టే హక్కు దశాబ్దాలుగా ఉంది. అయితే పక్క గ్రామమైన కంసాన్‌పల్లి వారు కూడా అదే చెరువుపై హక్కు కోరుతూ వివాదం రేపారు. ఈ రెండు గ్రామాలు వేర్వేరు జిల్లాల్లో ఉండటంతో సమస్య మరింత జటిలమైంది. దీంతో గడి పెద్దాపూర్ సొసైటీ సభ్యులు హైకోర్టును ఆశ్రయించగా, నెల రోజుల క్రితం వారికి అనుకూలంగా తీర్పు వచ్చింది. కోర్టు ఆదేశాలతో జిల్లా కలెక్టర్ కూడా చేపలు పట్టడానికి అనుమతి ఇవ్వాలని మత్స్యశాఖ ఏడీకి సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం చేపలు పట్టుకో వచ్చని ఏడీ ఫిష రీస్ మౌఖిక అనుమతి ఇచ్చా రు. దీంతో సంబ రపడ్డ 40 మంది మత్స్యకారులు వలలు, పడవలతో చెరు వుకు చేరుకు న్నారు. కానీ అక్క డికి వచ్చిన ఏడీ హఠా త్తుగా మాట మార్చే శారు. "ఇప్పుడు వద్దు, పెద్ద చెరువులో చేపలు పట్టొద్దు" అని ఆదేశించడంతో కార్మి కులు ఒక్కసారిగా షాక్‌కు గుర య్యారు. "కోర్టు తీర్పు ఉంది, కలెక్టర్ ఆర్డర్ ఉంది. అన్నీ ఉన్నా ఏడీ సార్ ఎందుకు వద్దంటున్నారు. పక్క ఊరు కంసాన్‌పల్లి వారి ఒత్తిడితోనే ఇలా చేస్తున్నారు" అని సొసైటీ అధ్యక్షుడు నర్సింలు ఆగ్రహం వ్యక్తం చేశాడు. "నెల రోజుల నుంచి అనుమతి కోసం తిరుగుతున్నాం. ఈలోపు చెరువులో నీళ్లు తగ్గి, ఆక్సిజన్ అందక వేలాది చేపలు చనిపోయాయి. కుళ్లిపోయి దుర్వాసన వస్తోంది. ఈ నష్టం ఎవరు భరిస్తారు? మా బతుకులు ఎవరు ఆదుకుంటారు?" అని మహిళా కార్మికురాలు లక్ష్మి కన్నీరు పెట్టుకుంది. అనుమతి విషయమై రెండు గ్రామాల కార్మికులు చెరువు వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అల్లాదుర్గం సీఐ రేణుక, ఎస్సై శంకర్ బృందాలతో బందోబస్తు నిర్వహించారు. ఇరువర్గాలకు సర్దిచెప్పి పంపించేశారు. హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేసి, చేపలు పట్టేందుకు లిఖితపూర్వక అనుమతి ఇవ్వాలి. నెల రోజులుగా జరిగిన జాప్యం వల్ల చనిపోయిన చేపలకు నష్టపరిహారం చెల్లించాలి. కంసాన్‌పల్లి వారి ఒత్తిడికి లొంగి పక్షపాతంగా వ్యవహరిస్తున్న ఏడీపై విచారణ జరిపించాలి. రెండు జిల్లాల సమస్య కాబట్టి జిల్లా కలెక్టర్ స్వయంగా జోక్యం చేసుకొని శాశ్వత పరిష్కారం చూపాలి. ఈ విషయమై ఏడీ ఫిషరీస్‌ను 'మన మెదక్' తరఫున సంప్రదించగా, "ఇది రెండు గ్రామాల మధ్య వివాదం. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా తాత్కాలికంగా ఆపాం. పై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం" అని చెప్పి ఫోన్ పెట్టేశారు. కోర్టు తీర్పును కూడా లెక్కచేయకుండా, కలెక్టర్ ఆదేశాలను పక్కనపెట్టి, ఒక వర్గానికి కొమ్ముకాస్తూ 40 కుటుంబాల జీవనోపాధిని దెబ్బతీస్తున్నారనే ఆరోపణలు మత్స్యశాఖపై తీవ్రంగా వస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి, న్యాయం చేయాలని బాధిత మత్స్యకారులు వేడుకుంటున్నారు.

## సింగరేణిలో భారీ కుంభకోణం.. రూ.1,600 కోట్లు

**ఖమ్మం :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో సుమారు రూ. 1,600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు (కేటీఆర్) సంచలన ఆరోపణలు చేశారు. ఈ భారీ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి కేటీఆర్ ఒక లేఖ రాశారుసింగరేణిలోని పలు స్టాక్‌యార్డుల్లో బొగ్గు నిల్వల నిర్వహణలో తీవ్ర అవకతవకలు జరిగాయని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. రికార్డుల ప్రకారం బొగ్గుపై సెస్, ఆదాయపు పన్ను చెల్లించినప్పటికీ, క్షేత్రస్థాయి తనిఖీల్లో నిల్వల మధ్య భారీ వ్యత్యాసం కనిపించిందని వివరించారు. ఈ వ్యవహారం వెనుక బొగ్గును అక్రమంగా తరలించి బహిరంగ మార్కెట్‌లో విక్రయించిన భారీ కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు. ఈ కుంభకోణం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ హస్తం ఉందని, లేదా బాధ్యులను కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేటీఆర్ విమర్శించారు.

## కరీంనగర్ ఎస్ఈ కార్యాలయం ఎదుట పెన్షనర్ల నిరసన

**ముకరంపుర :** మే నెలకు సంబంధించిన పెన్షన్ ఇంత వరకు విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ విద్యుత్ సంస్థ కరీంనగర్ సర్కిల్ కార్యాలయం ముందు విద్యుత్ సంస్థ పెన్షనర్లు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, విద్యుత్ సంస్థకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కరోనా సమయంలోనూ సకాలంలో పెన్షన్ చెల్లించినా, ప్రస్తుతం మాత్రం జూన్ 6 వ తేదీ వరకు కూడా పెన్షన్ చెల్లించకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని పలువురు పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి కరీంనగర్ సర్కిల్ పరిధిలో అన్ని క్యాడర్లకు చెందిన 2వేల మంది పెన్షనర్లు ఉన్నారని పేర్కొన్నారు. రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగుల పెన్షన్ చెల్లింపుల కోసం జెన్కో లో ప్రత్యేకంగా ట్రస్ట్ ఉందని, ప్రతినెలా ఇదే ట్రస్ట్ ద్వారా తమకు పెన్షన్ విడుదల అవుతుందని తెలిపారు. కొద్ది రోజుల క్రితం రైతు డిస్కం ఏర్పాటుపై ఈఆర్సీ నిర్వహించిన అభిప్రాయ సేకరణలో పలువురు విద్యుత్ విశ్రాంత ఉద్యోగులు రైతు డిస్కం ఏర్పాటుపై వ్యతిరేకంగా అభిప్రాయాలు తెలియజేశారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తమపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు.